నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,14 ఫిబ్రవరి 2025 — 8 పేజీలు

## ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధిగమించడంపై దృష్టి

**– ఢిల్లీలో జరిగిన భారత ఇంధన వారోత్సవాల్లో ఎంపీ పుట్టా మహేష్**



**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:** ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధికమించడంపై దృష్టి సారించాల్సి ఉందని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. భారత పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పెట్రోలియం ఇండస్ట్రీ ఈవెంట్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో భారత ఇంధన వారోత్సవం ఢిల్లీలో ఫిబ్రవరి 11 నుంచి 14 వరకు జరిగే భారత ఇంధన వారోత్సవాల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇంధన రంగంలో

- తరువాయి 2లో..







## ఎట్టకేలకు టీడీపీలోకి మాజీ మంత్రి ఆళ్లనాని

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు**

**ఉండవల్లి/ ఏలూరు,సూర్య బ్యూరో :** వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించిన ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) ఎట్టకేలకు గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో పార్టీ కండువా కప్పి ఆళ్ల నానిని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు. ఏలూరు శాసనసభ్యునిగా, సీనియర్ రాజకీయవేత్తగా, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా,ఆతర్వాత వైఎస్‌ఆర్సిపి అధినేత జగన్‌కు దగ్గరగా ఉన్న ఆళ్ళనాని గత సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం అనంతరం పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. కానీ అనతి కాలంలోనే కొందరు ముఖ్యుల సూచన మేరకు ఆయన తెలుగుదేశం పార్టీలో చేరేందుకు వ్యూహరచన చేశారు. ఉత్తరాంధ్రకు

- తరువాయి 2లో..

## మనిషికి బర్డ్ ఫ్లూ అంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం



- ఏలూరు జిల్లాలో అవాస్తవాలతో అలజడి సృష్టించవద్దు
- దేశంలో ఎక్కడా ఏ ఒక్క మనిషికి బర్డ్ ఫ్లూ సోకిన దాఖలాలు లేవు
- పశుసంవర్ధక శాఖచే 9966779943 నెంబర్‌తో కంట్రోల్ రూమ్

- మిగతా 2 లో..





## వేల్పూరు జి.కృష్ణ నందం పౌల్ట్రీలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

- కోళ్ళ షెడ్యూల్లోకి వెళ్లి పరిశీలన
- వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత ప్రక్రియపై ఆరా

**తణుకు,మేజర్‌న్యూస్:** కోళ్ల వైరస్ సోకిన ప్రాంతాల మినహా ఇతర ప్రదేశాల్లో నిరభ్యంతరంగా బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్లను వినియోగించవచ్చని, వైరస్‌కోళ్ల పూడ్చివేత ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో జి.కృష్ణ నందం పౌల్ట్రీస్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోళ్ల షెడ్స్‌లోఆర్.ఆర్.టి బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోళ్ల పూడ్చివేత పనులకు ఆరా తీశారు.ఎలా పూడ్చి పెడుతున్నారు, మీకు యాంటీవైరల్ డ్రగ్స్ ఇచ్చారా

- తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలో 8 నామినేషన్లు ఉపసంహరణ - పోటీలో 35 మంది



**ఏలూరు,మేజర్‌న్యూస్:** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో గురువారం 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి 54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వివిధ కారణాలతో 11మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించగా, మరో 8మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో 35మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించబడుతుంది.

– నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు – 1.గద్దే విజయలక్ష్మి (స్వతంత్ర అభ్యర్థి), 2.డా.కవలనాగేశ్వరరావు(స్వతంత్ర అభ్యర్థి), 3.దుర్గారావు పచ్చిగొళ్ల (స్వతంత్ర అభ్యర్థి), 4.పేరాబత్తుల సత్యవాణి (స్వతంత్రఅభ్యర్థి), 5.బాలాజీ గుండుమోలు

- తరువాయి 2లో..

## మరోసారి మానవత్వం చాటిన మంత్రి పార్థసారధి



- మిగతా 2 లో..



- మిగతా 2 లో..

## సిఎం సహాయనిధికి రూ.2 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే బడేటి

# వివాహము ఘనమైనది -పితాని, ముదునూరి



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రతి వ్యక్తికి జీవితంలో వివాహం అనేది ఒక కీలకమైన ఘట్టమని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజులన్నారు. గురువారం పాలకొల్లు లోని ఎస్ కన్వెన్షన్ హాల్లో నర్సాపురం పంచాయతీరాజ్ ప్రాజెక్టు ఏఈ సిహెచ్ అశోక్ కుమారుడు ప్రీతమ్ వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పితాని ముదునూరి మాట్లాడుతూ ఈరోజు వివాహం చేసుకున్న ఈ జంట సుఖ సంతోషాలతో అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. అనంతరం నూతన వధూవరులు ప్రీతమ్, శ్రావణి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులతో పాటు నరసాపురం ఎంపీపీ మైలబత్తుల సోనీ, ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లె%శీ% ఆనంద ప్రకాష్, ఏఎంసీ మాజీ చైర్మన్ లు ఉన్నమట్ల కబర్ధి, దొండపాటి స్వాములు, కొల్లబత్తుల రవి కుమార్,ఇంజే టి జాన్ కెనడి, దొంగ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలో 8 నామినేషన్లు ఉపసంహరణ - పోటీలో 35 మంది

**మొదటిపేజీ తరువాయి**

(స్వతంత్ర అభ్యర్థి),6.పిల్లంగోళ్ల లీలా నగేష్(స్వతంత్ర అభ్యర్థి), 7. సత్తిరాజు స్వామి(స్వతంత్ర అభ్యర్థి), 8.చక్రపాణి కోండ్రు(స్వతంత్ర అభ్యర్థి),

– పోటీలో ఉన్న అభ్యర్థులు –1. పేరాబత్తుల రాజశేఖరం(తెలుగుదేశం),2.కాట్రు నాగబాబు(తెలుగు నవగర్జన),3.షేక్ హుస్సేన్ (రిఫార్మ్ పార్టీ ఆఫ్ ఇండియా),4.కట్టా వేణుగోపాలకృష్ణ(స్వతంత్ర అభ్యర్థి), 5. కాండ్రేగుల నరసింహం (స్వతంత్ర అభ్యర్థి),6. కాళ్లూరి కృష్ణమోహన్ (స్వతంత్ర అభ్యర్థి), 7.కుక్కుల గోవిందరాజు(స్వతంత్ర అభ్యర్థి),8.కునుకు హేమకుమారి(స్వతంత్ర అభ్యర్థి), 9. కైలా లావణ్య(స్వతంత్ర అభ్యర్థి) 10.గౌతం బాబు కొల్లు(స్వతంత్ర అభ్యర్థి), 11. చిక్కాల దుర్గారావు(స్వతంత్ర అభ్యర్థి), 12. తాళ్లూరి రమేష్ (స్వతంత్ర అభ్యర్థి), 13. దత్తాత్రేయ నోరి(స్వతంత్ర అభ్యర్థి), 14. దిడ్ల వీరరాఘవులు(డివి రాఘవులు) (స్వతంత్ర అభ్యర్థి), 15. దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి), 16.నీతిపూడి సత్యనారాయణ(స్వతంత్ర అభ్యర్థి), 17. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి), 18. పిప్పళ్ల సుప్రజ(స్వతంత్ర అభ్యర్థి), 19. పేపకాయల రాజేంద్ర(శుభ) (స్వతంత్ర అభ్యర్థి), 20. బొద్దు శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి),21. బొమ్మనబోయిన వివిఎస్ఆర్ మూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 22. బొమ్మిడి సన్నిరాజ్(స్వతంత్ర అభ్యర్థి), 23. బండారు రామమోహన్ రావు (స్వతంత్ర అభ్యర్థి), 24. భీమేశ్వరరావు చిక్కా(స్వతంత్ర అభ్యర్థి), 25. మాకే దేవిప్రసాద్(స్వతంత్ర అభ్యర్థి),26. మెర్ల శాస్త్రులు(స్వతంత్ర అభ్యర్థి), 27. మోకన అంబేద్కర్ (స్వతంత్ర అభ్యర్థి), 28. రాజపూడి(స్వతంత్ర అభ్యర్థి), 29. జెటి రామారావు(స్వతంత్ర అభ్యర్థి), 30. రేవులగడ్డ మహేష్ బాబు(స్వతంత్ర అభ్యర్థి), 31. వానపల్లి శివగణేష్(స్వతంత్ర అభ్యర్థి), 32. యం.శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి), 33. శ్రీనివాస్ విష్ణువర్ధుల(స్వతంత్ర అభ్యర్థి), 34. జి.వి. సుందర్(స్వతంత్ర అభ్యర్థి), 35. హాసన్ షరీఫ్. అభ్యర్థులు తుది పోటీలో ఉన్నారు.

# ఎట్టకేలకు టీడీపీలోకి మాజీ మంత్రి ఆళ్లనాని

**మొదటిపేజీ తరువాయి**

చెందిన ఒక మాజీ మంత్రి ద్వారా తెలుగుదేశం అగ్ర నాయకత్వంతో చర్చలు ప్రారంభించి, ఫలవంతం అయ్యాక, చివరకు, కొంతకాలం అనంతరం గురువారం రాత్రి 8 గంటల తర్వాత విజయవంతంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. తొలుత ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వర్గం ఆళ్లనాని చేరికను తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. అయితే పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి శిరసా వహిస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ పరిణామాలు అన్నిటి అనంతరం, చివరకు ఆళ్ల నాని పార్టీలో చేరిపోయారు. ఆయన టిడిపిలో చేరిక పలుసార్లు వాయిదా పడింది. కానీ అన్ని అవరోధాలను సునాయాసంగా అధిగమించి ఆళ్ల నాని టిడిపిలో చేరారు.ఆయన తనయుడుని సీఎం చంద్రబాబుకు పరిచయం చేశారు. ఏలూరు జిల్లా టిడిపి నాయకులతో, మంత్రి పార్థసారథి, ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులతో కలిసి ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ పరిణామం వైసీపీకి పెద్ద షాక్ కాగా, జిల్లా తెలుగుదేశం పార్టీలో సరికొత్త పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. కాగా ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు, జిల్లా పరిషత్ చైర్మన్ గంటా ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

# మనిషికి బర్డ్ ఫ్లూ అంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకిందని అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సరైన నిర్ధారణ లేకుండా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించవద్దని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో బర్డ్ ఫ్లూ సంబంధిత అంశంపై జిల్లాలో తీసుకున్న చర్యలను కలెక్టర్ పాత్రికేయులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతవరకు దేశంలో ఎక్కడా ఏఒక్క మనిషికి బర్డ్ ఫ్లూ సోకిందన్న దాఖలాలు లేవని ఆమె స్పష్టం చేశారు. ఉంగుటూరు మండలం బాదంపూడిలో ఒక ఫౌల్ట్రీలో కోళ్లు చనిపోతున్నాయని ఫిర్యాదు అందగానే పశుసంవర్ధకశాఖ అధికారులను అప్రమత్తం చేసి మృతిచెందిన కోళ్ల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపడం జరిగిందన్నారు. వాటిని వ్యాధి నిర్ధారణకోసం భోపాల్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ కు పంపడం జరిగిందని, పిమ్మట బుధవారం సాయంత్రం సంబంధిత నివేదిక రావడం జరిగిందన్నారు. అందులో బర్డ్ ఫ్లూ పాజిటీవ్ గా నిర్ధారణ అయిందన్నారు. ఆ మేరకు వెంటనే ఎస్ఓపిని అమలు చేయడం లో భాగంగా జిల్లాలోని అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశామన్నారు. ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్ళు మృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు తెలియచేయాలంటూ 9966779943 టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్ ని ఏర్పాటు చేశామన్నారు. ఏదైతే బాదంపూడి లోని పౌల్ట్రీ ఫారంలో కోళ్లల్లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిందో అక్కడి నుంచి కిలో మీటరు మేర ఇన్ఫెక్టెడ్ జోన్‌గా పరిగణించడం జరిగిందన్నారు. 10 కిలోమీటర్ల వరకు సర్వేలెన్స్ జోన్‌గా పరిగణించడమైనదన్నారు.ఇన్ఫెక్టెడ్ జోన్‌లో ఉన్న కోళ్లఫారంలోని కోళ్లను పూర్తిగా కల్లింగ్‌చేసిఖననంచేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.వీరికి అవసరమైన పిపి కిట్లు, తదితరాలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా బర్డ్ ఫ్లూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ప్రజలకు వివరించేలాగా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా 10 కిలోమీటర్ల పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎవరికైనా వైరస్ లక్షణాలు కనిపిస్తే వారికి యాంటీవైరస్ మందులు అందించేందుకు సిద్ధం చేశామన్నారు. సమావేశంలోపశుసంవర్ధకశాఖ జెడి డా.టి. గోవిందరాజు, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటిన మంత్రి పార్థసారథి

**నూజివీడు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి చాట్రాయి మండలం పర్యటనకు రోడ్డు మార్గంలో వెళుతుండగా నూజివీడు పట్టణ ఎమ్, ఆర్, అప్పారావు కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో పడి ఉన్న రావిచర్ల గ్రామానికి చెందిన బి.చిన్నారావు ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించి తన ద్విచక్ర వాహనాన్ని పూర్తిగా బాగుచేసి ఇంటికి పంపించాలని తెలుగుదేశం నాయకులైన చందూకు మంత్రి ఆదేశించారు.

## సిఎం సహాయనిధికి రూ.2 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే బడేటి

**ఉండవల్లి/ఏలూరు,మేజర్ న్యూస్:** మార్సంట్ ఛాంబర్ ఏలూరు వారు ఎపి సీఎం సహాయనిధికి ఇచ్చిన రూ.2 లక్షల చెక్కునుగురువారం సీఎం చంద్రబాబుకి శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) అందచేశారు.

## ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధిగమించడంపై దృష్టి

**మొదటిపేజీ తరువాయి**

కొత్త ఆవిష్కరణల ద్వారా ఇంధన రంగం భవిష్యత్తును రూపుదిద్దే అవకాశాన్ని ఇది కల్పిస్తుందని ఎంపీ తెలిపారు. ఇండియా ఎనర్జీ వీక్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నిర్వాహకులు, ఔత్సాహికులు, నిపుణులను ఏకం చేసే అతి ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఎనర్జీ ఈవెంట్‌గా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల డైనమిక్ వేదికలో ఉన్నత స్థాయి చర్చలు, వ్యాపార నెట్‌వర్కింగ్, వంటివి ఎనర్జీ రంగంలో సహకారాన్ని ప్రోత్సహిస్తుందని వెల్లడించారు.

700 కంటే ఎక్కువ గ్లోబల్ ఎగ్జిబిటర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించగా,70 వేలకు పైగా ప్రతినిధులు హాజరై తాజా ఆవిష్కరణలను అన్వేషిం చేందుకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచుకు నేందుకు ప్రపంచ స్థాయిలో ఎనర్జీ భవిష్యత్తును రూపుదిద్దేం దుకు అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోందని ఎంపి తెలిపారు.

## వేల్పూరు జి.కృష్ణ నందం పౌల్ట్రీలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**మొదటిపేజీ తరువాయి**

అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేల్పూరు జి కృష్ణ నందం పౌల్ట్రీస్‌లో వున్న ఐదు షెడ్లు లో వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత ప్రక్రియ ఆర్ఆర్‌టిబృందాల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదిను కొనసాగుచు న్నాయన్నారు.ఈ ప్రక్రియ నిర్వహణకు పశు వైద్యులతో కూడిన 22 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

వైరస్ సోకిన కోళ్లను చంపి తవ్విన గుంటలో ఒక లేయర్ కోళ్లు ఒక లేయర్ లైమ్ ఇలా లేయర్ బై లేయర్ వేస్తూ పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సోడియం క్లోరైడ్, పొటాషియం పర్మాంగనేట్‌వేసి కోళ్లపూడ్చివేతచేపట్టడం జరిగిందన్నారు. పౌల్ట్రీలో సుమారు 20 వేల కోళ్లు వరకు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు.

కోడి మాంసం, గుడ్లు అసలు తినకూడదని చెప్తున్నారని ఒక విలేకరి అడిగినప్రశ్నకుసమాధానం ఇస్తూ కేంద్రం, శాస్త్రవేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించడం జరిగిందని, కోళ్లకువ్యాధి సోకిన ప్రాంతా నికి ఒక కి.మీ మినహా మిగతా ప్రాంతాల్లో బాగా ఉడికించిన కోడి మాంసం, గ్రుడ్లను నిరభ్యంతరంగా వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే మనుషులకు వైరస్ సోకిందన్న వార్తల్లో నిజం లేదని,ఇటువంటి లక్షణాలు ఎక్కడ నమోదు కాలేదని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా ఇన్చార్జి వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానునాయక్, తహశీల్దారు డి.వి.యస్. యస్. అశోక్ వర్మ, యంపిడివో ఆర్.లోహిత్ జయ సాగర్, వివిధ మండలాలు పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్య నిపుణులు, టెక్నికల్ బృందం, వైద్య సిబ్బంది, తదితరులు వున్నారు.

# మర్రాపు ,వంకినేని ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఆర్టీసీలో కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధికి, ఏఐటీయూసీ అభివృద్ధికి తద్వారా సిపిఐ నిర్మాణానికి కృషిచేసిన మహనీయులు మర్రాపు సత్యనారాయణ, వంకినేని శ్రీశైల మల్లికార్జునుడుల ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. కొత్తపేట ఫ్రెండ్స్ సర్కిల్ సెంటర్లో గురువారం వారి వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షత వహించారు. మర్రాపు స్మారక స్థూపానికి బండి వెంకటేశ్వరరావు పూలదండ వేసి నివాళు లర్పించారు. మర్రాపు చిత్రపటానికి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ చైర్మన్ రాఘవులు, మర్రాపు తనయుడు మర్రాపు జగదీశ్వరరావు పూలమాలలు వేయగా వంకినేని చిత్రపటానికి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి బి రాంబాబు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఎఐటియుసి, సిపిఐ నిర్మాణానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మర్రాపు, వంకినేని ఆశయాలను ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి బి రాంబాబు, ఏలూరు డిపో గౌరవ అధ్యక్షులు వై శ్రీనివాస్, ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎస్ సంజీవరావు, ఏఐటీయూసీ నాయకులు కడుపు కన్నయ్య,ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శనివారపేట బివి రావు, ఎస్ ధనంజయ, బట్టా మాణిక్యాలరావు, ఏఐటీయూసీ నాయకులు పుప్పాల శ్రీనివాసరావు బివి సుబ్రహ్మణ్యేశ్వర రావు, రెడ్డి నాగేశ్వరరావు సిపిఐ నాయకులు చింతల సూర్యనారాయణ, గేదెల నాగేశ్వరరావు,కొత్తల రాము,కనకం జగన్ బుగ్గల ప్రభాకర్ రావు,అరిగెల యోహాన్ , రౌతు వెంకటేశ్వరరావు,అల్లు త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదు : ఏవో చెన్నారావు

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట నిర్దిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నారని,11 అంకెలు ఉండే ఈవిశిష్ట గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు చాలా అవసరం అని మండల వ్యవసాయశాఖా ధికారి పలగాని చెన్నారావు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో నమోదుచేయించుకుని ఈవిశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని, రైతన్నల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, సేవలు అమలు చేస్తున్నాయని,ఈ పథకాలు అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేలా ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నారని, మండలంలోని రైతు సేవా కేంద్రంలో ఇప్పటికే అన్నదాతల వివరాల నమోదు ప్రక్రియ మొదలైందని,ఇప్పటికే 2200 మంది రైతుల వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం స్వంత భూమి ఉన్న ప్రతి రైతు అర్హుడేనని,రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబరు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని సంప్రదించాలని,రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతుల సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్లో నమోదు చేస్తారని,నిర్దేశిత పోర్టల్ లో రైతు భూమి వివరాలు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ వివరాలు నమోదు చేస్తారని అన్నారు. ఈ నమోదు పూర్తికాగానే రైతుల మొబైల్ ఫోన్ కు ఓటిపి వస్తుందని, ఈ ఓటీపీని రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియచేస్తే నమోదు ప్రక్రియ పూర్తి అయ్యి, రైతులకు ప్రత్యేక



గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత బలోపేతం కోసం సపోర్ట్ సెంటర్





– ప్రారంభించిన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మహిళా పోలీస్ స్టేషన్‌లో సపోర్ట్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడానికి, మహిళా పోలీస్ స్టేషన్‌లో సపోర్ట్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సెంటర్ లో భూమిక ఉమెన్ కలెక్టివ్ ప్రతినిధులు మహిళా,సమస్యలను నేరుగా తెలియజేసి,అవసరమైన సహాయం పొందవచ్చు. ఈ సందర్భంగా,జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ మహిళల భద్రతే మన లక్ష్యం. వారి భద్రతకు అనుగుణంగా పోలీసు సిబ్బంది పని చేయాలి అని తెలిపారు. మహిళలు తమ సమస్యలను సపోర్ట్ సెంటర్‌లో నేరుగా తెలియజేయవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో, టోల్‌ఫ్రీ నంబర్లు 112 లేదా 1098 లేదా 1930లకు కాల్ చేయవచ్చు. ఈ సెంటర్ ద్వారా మహిళలకు అవసరమైన న్యాయం చేయడానికి కృషి చేయబడుతుంది. మీ సహకారం మన సమాజాన్ని సురక్షితంగా ఉంచడంలో కీలకమైనది. ఈ కార్యక్రమంలో డిఎస్పి డి శ్రావణ్ కుమార్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యమ్ సుబ్బారావు మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై కాంతి ప్రియ,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ వై వి రమణ,వన్ టౌన్ ఎస్ఐ మదీనా భాష,2 టౌన్ ఎస్ఐ రామకృష్ణ, భూమిక మహిళల సామూహిక చీఫ్ ఫంక్షనరీ,కొండవేటి సత్యవతి,కౌన్సిలర్ నాగా సుజీ డాక్టర్ వి మనోహరి, గ్రామా డీప్ ఛారిటబుల్ ట్రస్ట్ ఎ లక్ష్మి, ఆర్టీడి జిల్లా న్యాయమూర్తి,మదావి లత , ఆశా జ్యోతి అసమమ్,నిరామాలా,వన్ స్టాప్ సెంటర్ కోఆర్డినేటర్ మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై శిక్షణా



**భీమడోలు,మేజర్ న్యూస్:** అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందజేసేందుకు, అధునీకరించిన సేవల పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న పోషన్ బి పఠాన్‌బి శిక్షణా తరగతుల సేవలను కార్యకర్తలు సద్వినియోగపరుచుకోవాలని, ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ ఇన్చార్జి సిడిపిఓ షెహనాజ్ బేగం,పూళ్ళ సెక్టార్ పర్యవేక్షకులు నూర్జహాన్ బేగం కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మండలానికి చెందిన 64 మంది అంగన్వాడీ కార్యకర్తలకు గుండుగొలను,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు వేదికగా మూడు రోజులు పాటు కొనసాగే శిక్షణా తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లుగా షహనాజ్ బేగం, నూర్జహాన్ బేగం వ్యవహరించారు. భీమడోలు వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నూర్జహాన్ బేగం మాట్లాడుతూ శిక్షణా తరగతులలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రారంభ ప్రేరణ,ప్రారంభ బాల్య సంరక్షణ విద్య,పాఠ్యాంశాల అంశాల బోధనా విధానాలు,కార్యకర్తలకు సదరు అంశాల పట్ల అవగాహన కల్పించుట,సామర్థ్యాలను అభివృద్ధి చేయుట, సంఖ్యాశాస్త్రం ఇతర అంశాల గురించి వివరించుట, అమలు కానున్న పోక్షణ్ – 2,చిన్నారుల ఆహార పద్ధతులు, పోషకాహార విలువల పట్ల అవగాహన కల్పించడం వంటి అంశాలు ఉంటాయన్నారు. గురువారం ప్రారంభమైన శిక్షణా తరగతుల్లో కార్యకర్తలకు 9 సెక్షన్లలో వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించటం జరిగిందని తెలిపారు. మండలానికి చెందిన పలువురు అధికారులు కొనసాగుతున్న శిక్షణా తరగతులను పరిశీలించారు. తగు సూచనలు అందజేశారు.

## భద్రాద్రి సీతారామాలయ దివ్య రథోత్సవ పాదయాత్ర





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ప్రజల్లో ధార్మిక చైతన్యాన్ని నింపుటకు గత 14 సంవత్సరాలుగా శ్రీ భద్రాద్రి సీతారామాలయ దివ్య రథోత్సవ పాదయాత్ర కాకినాడ నుంచి భద్రాచలం కి ప్రారంభించమని అందులో భాగంగా 250 మంది భక్తులతో కాకినాడ నుంచి భద్రాచలం పాదయాత్రకు చేసుకుంటూ గురువారం లక్ష్మీపురం చేరుకున్నామని శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురు స్వామీజీ అన్నారు. దారి పొడవునా దాతలు భోజన వసతి అల్పాహార వసతి చల్లటి మజ్జిగ మంచినీళ్లు అందిస్తూ స్వాగతం చెబుతున్నారని వారందరికీ ఆ శ్రీరాముని దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. 17వ తేదీకి భద్రాచలం చేరుకుంటామని అన్నారు. మండలంలోని లక్ష్మీపురం పాదయాత్ర చేరుకోగానే విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ పాదయాత్రగా వచ్చే స్వాములకు స్వాగతం పలికారు. రామ భక్తులు గ్రామ పెద్దలు కొల్లూరు రాంబాబు పాదయాత్రలకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారని వారు వారి కుటుంబ సభ్యులు శ్రీరాముడు దయతో జీవించాలని దీవించారు. జీలుగుమిల్లిలో కక్కిరాల అప్పారావు సాయంకాలం టీ మజ్జిగ స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాత్రి అశ్వరావుపేటలో బస చేస్తామని శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురు స్వామీజీ అన్నారు. కాకినాడ నుంచి ఎనిమిదో తేదీన బయలుదేరినామని స్వామివారి విగ్రహాలతో కూడిన రథాన్ని భక్తులను తాళ్లతో లాగుకుంటూ భద్రాచలం చేరుకుంటామని స్వామీజీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాంబాబు, అక్కిశెట్టి ప్రసాదు, కంచర్ల పాండురంగారావు, కక్కిరాల అప్పారావు, యనమల సత్యనారాయణ, వేదుల జనార్ధన రావు, కకిరాల మురళి, రాపాక గోపాలరావు, కొత్తూరు మోహన్ రావు, బొంతు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్టు సర్వేని వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని చేపట్టిన సర్వేను వేగవంతం చేసి,మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున 20 గ్రామాలలో జరుగుచున్న పైలెట్ విలేజీ సర్వేపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున 20 గ్రామాల పైలెట్ విలేజీ సర్వే ఏలా జరుగుతుందని గ్రామాలు వారీగా ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.ఎంత మంది రైతులకు, భూ యజమానులకు నోటీసులు అందజేశారని,నోటీసులు అందజేసిన వారందరూ సర్వేచేస్తున్న సమయంలో వస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు తలెత్తినా త్వరితగతిన పరిష్కరించుకుని ముందుకు సాగాలన్నారు. జిల్లాలో కొన్ని గ్రామాలలో కొంత మంది అధికారులు నోటీసులను తక్కువగా అందజేయడం జరుగుతుందని,దీనికిగల కారణాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకుని, ఇలా పునరావృతం కాకుండా చూడాలన్నారు. జిల్లా స్థాయి అధికారి నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు సమన్వయంతో పనిచేసి ఏటువంటి తప్పిదాలు లేని సర్వే రికార్డులను తయారు చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి తనిఖీలు చేపట్టాలని, రైతులు, భూ యజమానులు సమక్షంలోనే సర్వేలు నిర్వహిస్తే సమస్యలు తలెత్తవని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు కె.శ్రీనివాసు, యం.ఏ.కె.కుమార్, కె.నాగభూషణం,జి.మల్లిఖార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి షాక్ - మంత్రి సమీక్షంలో పలువురు టిడిపిలో చేరిక

**చాట్రాయి,మేజర్ న్యూస్** మండలంలో టిడిపికి కంచుకోటైన ఋూరుగూడెం గ్రామంలో వైసిపి కి భారీ షాక్ తగిలింది. మండలంలో బూరుగూడెం గ్రామంలో అప్పటి కాంగ్రెస్‌కు ఇప్పుడు వైసిపి కి కంచుకోట రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వైసీపీకి పట్టువున్న గ్రామాలలోపట్టు సాధించాలని లక్ష్యంతో పద్మవ్యూహం పన్నుతున్నారు. గత కొద్ది నెలలుగా నూజివీడు నియోజకవర్గంలో చాట్రాయి మండలంలో కంచుకోటైన వైసీపీ గ్రామాలపై కంచుకోట అయినా వైసీపీ పర్వతాపురం గ్రామంలో వైసీపీ రెబెల్ అభ్యర్థి మిద్దె సత్యనారాయణ వర్గాన్ని తెలుగుదేశం పార్టీలో చేర్చుకొని అక్కడ ఆ గ్రామం వైసిపి ప్రొఫైల్ ను తగ్గించారు. అలాగే ఇప్పుడు బూరు గూడెం గ్రామంలో సూర్యనారాయణ ఆధ్వర్యంలో 200 మంది వైసీపీ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంత రం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఇప్పుడున్న ప్రభుత్వానికి. తేడా ప్రజల గమనిస్తున్నారు అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగం ఎక్కువైందని. ఇప్పుడు ముఖ్యమంత్రి, మంత్రి,లోకేష్ విదేశీ పెట్టుబడులు విదేశీ పరిశ్రమల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి.బసవ రెడ్డి మోరంపూడి శ్రీనివాసరావు,మరిడి చిట్టిబాబు అడ్వకేట్ శ్రీనివాస రావు,విజయ డైరీ డైరెక్టర్ బట్టు రామచంద్ర పులువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రబీ పంట ధాన్యం సేకరణకు ముందస్తు చర్యలు





### - అధికారులతో జేసి పి.దాత్రిరెడ్డి సమీక్ష

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాబోవు 2024-25 రబీ పంట కాలంలో ధాన్యం కొనుగోలుకు సంభందించి ధాన్యం పండించు రైతుల ఖచ్చిత వివరాలు పూర్తి పారదర్శకంగా పంట నమోదు చేసి, ఈ కెవైసి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో 2024-25 రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక అమలులో భాగంగా జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా అగ్రిగ్రేడ్ మార్కెటింగ్ అధికారి జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్, తూనీకలు మరియు కొలతల సహాయ కంట్రోలర్ జిల్లా కోపరేటివ్ అధికారి,దాన్యం కొనుగోలుసహాయ ఏజన్సీల జిల్లా అధికారులు,రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షులు,అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వ్యవసాయ శాఖ వారిచే నమోదు చేయబడిన ఆపంట ఆధారముగా మాత్రమే జరుగునని కావున, జిల్లాలో వరి సాగు చేయుచున్న రైతు పేరును కౌలు రైతుల పేర్లను కూడా ఖచ్చితముగానమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుటకు కావలసిన గోనే సంచులను రైస్ మిల్లర్లుముందస్తుగానే పరిశీలించి మంచి స్థితిలో గల గోనే సంచులను ముందుగానే జిల్లా కోపరేటివ్ అధికారి వారు నిర్దేశించిన గోడౌన్లలో ఉంచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై, ప్రభుత్వం రైతులకు కల్పించు సౌకర్యములపై అనగా చెల్లించు ఖర్చు వంటి విషయలను రైతులకు గ్రామసభల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని, కరపత్రములు/బ్యానర్లు ద్వారా కూడా అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ విశ్రీలక్ష్మి,డీఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు,డిసివో శ్రీనివాస్, అర్టీవో మదాని, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో కాండం తొలుచు పురుగు



నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని సీతారామ పురం,రుస్తుంబాధ గ్రామాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమారి, ఎఇఒ లక్ష్మీనారాయణ,విఏఏ సురేష్ కుమార్,శ్రీనివాస దొర గురువారంపంట పొలాలను పరిశీలించారు. ఈ పొలాల్లో కాండం తొలుచు పురుగు లేదా మొవ్వ తొలుచు పురుగు ఎక్కువగా ఉన్నదని గుర్తించారు. నివారణ కొరకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రా. ఎకరానికి వాడాలని, పాము పొడ తెగులు,అగ్గి తెగులు కూడా గమనించడం జరిగిందన్నారు. పాము పొడ తెగులు నివారణకు ప్రోపికోనజోల్ లేదా టిల్ట్ లేదా వ్యాలీడమైసిన్ 200 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చేయవలెనని,అగ్గి తెగులు నష్టపరిమితిలోపు గమనించడం జరిగిందని,దాని నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరానికి పిచికారి చేసి నివారించు కొనవలెనని రైతులకు సూచించారు. రైతులందరూ కూడా తమ రైతు సేవా కేంద్రం పరిధిలో గల వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు,ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని. ఫార్మర్ రిజిస్ట్రీ (యూనిక్ ఐడి). నమోదు చేయించుకోవాలని కోరారు. యూనిక్ ఐడి కలిగి ఉండటం వల్ల రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ,పంట నష్టపరిహారం , ఇన్సూరెన్స్, వ్యవసాయాంత్రీకరణ,మొదలగు రాయితీలకు అర్హులవుతారని అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం



పాలకొల్లు, మేజర్ న్యూస్ స్థానిక 2, 24,25,26, వార్డుల్లో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపును కోరుతూ కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కన్నేన గౌరు నాయుడు,మండ అవినాష్,వట్టం గణేష్, గంధం సుబ్బారావు, పొట్నూరు శ్రీనివాస్, మీసాల రాము, అల్లం తాతాజీ తదితరులు పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, మన నియోజకవర్గంలో మంత్రి రామానాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రభుత్వానికి అండగా నిలబడేలా మొదటి ప్రాధాన్యత ఓటును రాజశేఖరంకు వేయాలని అభ్యర్థించారు. వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను, ఉద్యోగులను కలిశారు.

## చికెన్ వ్యాపారులు మాస్కులు ధరించాలి : కమిషనర్



**నరసాపురం, మేజర్‌న్యూస్** : పట్టణంలో చికెన్ వ్యాపారం చేసే వారు మాస్కు ధరించి, చేతులకు గ్లౌజులు వేసుకోవాలని పరిశుభ్రమైన వాతావరణంలో వ్యాపారం చేయాలని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న ఈ సమయంలో వ్యాపారులు సరియైన చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఇబ్బందులు పడతారన్నారు. వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండేవారు, వృద్ధులు, చిన్న పిల్లలు కొంతకాలం చికెన్ కి దూరంగా ఉండటం శ్రేయస్కరమని కమీషనర్ సూచించారు.

# బాదంపూడిలో ముమ్మరంగా పారిశుధ్ధ్య పనులు





**– బర్డ్ ఫ్లూ పక్షులు,కోళ్లకు మాత్రమే వస్తుంది – మనుషులకు రాదు**

**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** బాదంపూడి గ్రామపంచాయతీలో బర్డ్ ఫ్లూ అనే కోళ్ల సంబంధ వ్యాధి ప్రబలినట్టు పశువైద్య శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం గురువారం ఉదయం పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో కలెక్టర్ ఆదేశాలను అమలు చేయు నిమిత్తం పలు శాఖల అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ తరపున బాదంపూడి పంచాయతీలో పది టీముల పారిశుధ్య సిబ్బందితో సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రేపు పలు ప్రాంతాల్లో డోన్ల సహకారంతో సోడియం వైపు క్లోరైడ్ సొల్యూషన్ స్ప్రే చేయడం జరుగుతుంది అదేవిధంగా మెడికల్ క్యాంపు కూడా కండక్ట్ చేయడం జరిగింది పోలీస్ శాఖ వారితో చెక్ పోస్ట్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఒక వారం రోజులు పాటు బాదంపూడి గ్రామం పరిధిలో ఉన్న పది కిలోమీటర్ పరిధిలో ఉన్న ప్రజలు కోడి మాంసం కోడిగుడ్లు తినరాదని అదేవిధంగా ఆ ప్రాంతాల్లో చనిపోతున్న కోళ్లను ఖననం చేయాలి గాని దగ్గర్లో ఉన్న చెరువుల్లోగాని డ్రైనేజీల్లాగాని కాల వల్ల గాని వెయ్యి రాదని హెచ్చరించారు. కోళ్ల నుంచి మనుషులకు సోకే అవకాశాలు లేవు కాబట్టి ప్రజలు వదంతులు నమ్మొద్దని ఈ సందర్భంగా వైద్య శాఖ అధికారులు పంచాయతీ శాఖ అధికారులు రెవిన్యూ సిబ్బంది తెలియజేశారు.

## గ్రామ సభలలో స్వీకరించిన దరఖాస్తులకు పరిష్కారం చూపాలి

**– జే సి రాహుల్ కుమార్ రెడ్డి**



**నరసాపురం, మేజర్ న్యూస్ :** రెవిన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభలలో స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు గురువారం ఆర్డీవో కార్యాలయంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆర్డీవో ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పి జి ఆర్ ఎస్, గ్రామ రెవిన్యూ సదస్సులు, రీ సర్వే 22–ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై ఆర్డీవో, పాలకొల్లు, పోడూరు, నరసాపురం, మొగల్తూరు, తహసిల్దారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు నమోదు, రీ సర్వే 22–ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై సమీక్షించి ఆయా అంశాలకు సంబంధించి త్వరితగతిన పురోగతి సాధించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ అన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆర్డిఓ, తహసిల్దార్లు, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డిఓ దాసిరాజు, తహసిల్దార్లు టి.రాజేశ్వరి, వై.దుర్గా కిషోర్, సయ్యద్ మౌలానా పజిల్,కే.రాజకిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు నెల్లూరులో జరిగే పిడిఎస్‌యు సభ పోస్టర్ ఆవిష్కరణ



ఏలూరు,మేజర్‌న్యూస్: 14వ తేదీన నెల్లూరులో జరిగే పిడిఎస్‌యు విలీన సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ఏలూరు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోట దిబ్బ జూనియర్ కళాశాలలో విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం నగర ప్రధాన కార్యదర్శి ఎస్.సునీల్, నగర ఉపాధ్యక్షులు శాంతి కిరణ్. తేజ ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదవాడి పూర్తి ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వానిదే

**– రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార శాఖల మంత్రి పార్థసారథి**



**చాట్రాయి,మేజర్ న్యూస్:** చాట్రాయి మండలం బూరుగు గూడెం పర్యటనలో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు రాజభోయిన శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్, శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను పేరు పేరున పలకిరించారు. మెరుగైన వైద్యం అందిస్తానని భరోసా ఇచ్చిన మంత్రి పార్థసారథి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి త్వరలో ఆర్థిక సహాయం అందిస్తానని అన్నారు. శ్రీరాములు గత 30 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసారని,గొప్ప క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొని ఎనలేని సేవ చేసారని మంత్రి అన్నారు, శ్రీరాములు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి,పలు వ్యక్తిగత పథకాలు అందేలా నా వంతు సహాయ, సహకారాలు అందిస్తానాని,మంత్రి అన్నారు. శ్రీరాములు కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు. కుటుంబ సభ్యులు వారి బంధు మిత్రులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేస్తున్నారు,

## క్యాన్సర్ వ్యాధిపై డెంటల్ కాలేజీచే అవగాహన ర్యాలీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఓరల్ ,మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కోసం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల ఓరల్ అండ్ మ్యాక్లో ఫేషియల్ సర్జరీ విభాగం నిర్వహించిన ర్యాలీని శనివారపు పేట నుంచి దంత కళాశాల వరకు జరిగింది. ప్రపంచంలో చాలామంది క్యాన్సర్‌తో బాధపడు తున్నారని దీని సందర్భంగా ఆ విభాగం హెచ్వోడీ వి ఆర్ చంద్రబాబు సారథ్యంలో ఈ ర్యాలీని నిర్వహించారు ప్రపంచంలోని చాలామంది ధూమపానం,మద్యపానంతో పాటు ఆహారం జంక్ ఫుడ్ తీసుకోకపోవడం వలన అలవాటు చేసుకుని పొగాకు,గుట్కా లాంటివి వాడటం వలన ఈ క్యాన్సర్ వస్తుందని ఏలూరు ప్రజలకు అవగాహన కోసం ఈర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్,సెక్రటరీ జి.మోజెస్ సహకారంతో ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లవా రాజు సర్జరీ డిపార్ట్మెంట్ స్టాప్ డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.

## నేడు అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నార్త్ – ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11కెవి అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న 11 కెవి అశోక్ నగర్‌ఫీడర్‌కు చెట్ల కొమ్మలు తొలగించుట, లైన్లకు మరమ్మతు చేయుటకు 14వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరమ్మతు చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక అశోక్ నగర్ స్టేషన్ పరిధిలో గల అశోక్ నగర్ , పతేబాద్ మంచినీళ్ళ తోట,చైత్ర హాస్పిటల్ రోడ్,మోతేవారి తోట ఏరియాలకువిద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని,వినియోగదారులు గమనించి సహకరించాలని అంబేద్కర్ కోరారు.

## హెల్మెట్ వాడకంతో ప్రాణ రక్షణ



కైకలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు రూరల్ వి.రవి కుమార్ ఆధ్వర్యంలో గురువారం కైకలూరు రూరల్ ఎస్ఐ రాంబాబు హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాలపై రహదారి భద్రతను పెంపొందించే ందుకు,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం అత్యంత అవసరం. హెల్మెట్ వాడకంతో తల గాయాల నుండి రక్షణ పొందవచ్చు, ఇది ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో, కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ,సిబ్బంది ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా వాహనదారులకు హెల్మెట్ ధరించడం ప్రాముఖ్యతను వివరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు తమ భద్రత కోసం హెల్మెట్ ధరించాలి. ఇది కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన కుటుంబాల సంతోషం కోసం కూడా అవసరం. కాబట్టి, హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రతా నియమాలను పాటించి,మీ ప్రాణాలను కాపాడుకోండి. మీ సహకారం మన సమాజాన్ని సురక్షితంగా ఉంచడంలో కీలకమైనది అని కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రాంబాబు తెలియచేశారు.

# సైబర్ నేరాలు,సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలపై అవగహన





ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ,ఎస్సై కాంతిప్రియ సిబ్బంది మహిళాలు,బాలికలు,వృద్ధులు రక్షణ కోసం అభయ రక్షక దళం సభ్యులు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమం మహిళలు, బాలికల రక్షణను దృష్టిలో ఉంచుకొని,అభయారక్షక దళ సభ్యులు గస్తీ నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో,అభయ వాహనం ద్వారా ప్రజలకు దృశ్యరూపంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు,మహిళల భద్రతకు అవసరమైన సూచనలు, ఆత్మరక్షణ పద్ధతులపై మార్గదర్శనం అందిస్తున్నారు. ఈ కార్యక్రమాలు సమాజంలో మహిళలపై జరిగే నేరాలను తగ్గించేందుకు, ప్రజల్లో భద్రతా పరమైన చైతన్యాన్ని పెంపొందించేందుకు ఉపయోగప డుతున్నాయి.

టోల్ ఫ్రీ నెంబర్ 112 సైబర్ నేరాల నిర్మూలన కొరకు 1930 బాల్య వివాహాల నిర్మూలన కొరకు 1098 అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కొరకు ఏలూరు జిల్లాలో వాట్సాప్ నెంబర్ 9550351100ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని అభయ రక్షక సభ్యులు కల్పించారు.

# ఆత్మహత్య చేసుకుంటానన్న యువకుడిని కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకుంటానని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చిన యువకుడిని భీమడోలు పోలీసులు కాపాడారు. గురువారం సాయంత్రం ఆ యువకుడినికి ఎస్సై వై సుధాకర్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి అతని కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కురెళ్ళగూడెం గ్రామానికి చెందిన కీళ్ళ ధనుష్ అనే యువకుడు తాను చేసిన అప్పులు తీర్చమని తండ్రి సీతారామయ్య పై ఒత్తిడి తెచ్చాడు. దీనిపై అతని తండ్రి మందలించడంతో అలిగిన యువకుడు ఇంటి నుంచి బయటకు వచ్చి వేరొక ప్రాంతం నుంచి తాను ఆత్మహత్య చేసుకోనున్నట్లు ఫోన్ ద్వారా తండ్రికి సమాచారం ఇచ్చాడు. దీనిపై తండ్రి పోలీసులను సంప్రదించారు. దీనిపై స్పందించిన ఎస్సై తన ఐటి కోర్ సిబ్బంది సహకారంతో ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటానన్న ధనుష్‌ను 30 నిమిషాల వ్యవధిలో గుర్తించారు. అతనిని పోలీస్ స్టేషన్‌కు తెచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆత్మహత్యా ప్రయత్నం చేస్తామని తెలిపిన వ్యక్తిని కాపాడిన భీమడోలు పోలీసుల చాకచక్యాన్ని పలువురు అభినందించారు.

# కార్మికులు ఈ-శ్రమ్ కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి





**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలో వివిధ పనులలో కార్మికులుగా పనిచేస్తున్నవారికి ఈ- శ్రమ్ కార్డులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ చెప్పారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులుకు ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఉపాధిహామి, తాపీ పనివాళ్ళు, వడ్రంగి, చేతివృత్తులు, అన్నిరంగాల శ్రామికులు తప్పకుండా నమోదు చేసుకుని గుర్తింపు కార్డు పొందాలని సూచించారు. దీనిద్వారా వివిధ పథకాలులో లబ్ధిదారులు పొందవచ్చని తెలిపారు. ఈ-శ్రమ్ కార్డు ఉన్నవారికి 2లక్షల ప్రమాదబీమా, పూర్తి అంగవైకాల్యానికి 2లక్షలు,పాక్షిక అంగవైకాల్యానికి 1లక్ష రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ-శ్రమ్ నమోదుకు 16సంవత్సరాలనుండి 59సంవత్సరాల స్త్రీలు,పురుషులు అర్హులని చెప్పారు. దీనికి ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్,ఆధార్ కి అనుసంధానం చేసి ఉన్న మొబైల్ నెంబర్ తో గ్రామంలోని పంచాయతీని లేక ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఎన్.ఆర్.ఇ.జి. యస్. ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఆరోగ్యం కార్యకర్త లక్ష్యం కావాలి



**పెదవేగి,మేజర్ న్యూస్:** లబ్దిదారుల ఆరోగ్య సంరక్షణ అంగన్వాడీ కార్యకర్తల లక్ష్యం కావాలని పెదవేగి సెక్టార్ అం గన్వాడీ సూపర్వైజర్ సీహెచ్ పార్వతి అన్నారు. లబ్దిదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అనువుగా అంగన్వాడీ కార్యకర లకు మూడురోజులపాటు శిక్షణ ఏర్పాటు చేశారు. తొలిరోజు గురువారం పెదవేగి, విజయరాయి గ్రామాల్లో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో అంగన్వాడీ కార్యకర్తలకు విదుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ లబ్దిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పోషకాహారాన్ని అందించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్లలో పెంచుతున్న ఆకుకూరలను. లబ్దిదారులకు అందించాలని ఆమె సూచించారు. విజయరాయిలో జరిగిన శిక్షణ తరగతుల్లో విజయరాయి సెక్టార్ సూపర్ వైజర్ మేరిబాయి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు లోకల్ చాప్టర్‌తో ఒప్పందం



**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరుకు ఇటీవల ఐఐటి మద్రాస్ వారితో ఎన్.పి.టి.ఈ.ఎల్,స్వయం అనే ఆన్‌లైన్ కోర్సులను లోకల్ చాప్టర్ అనే హోదా ద్వారా నిర్వహించుటకు ఒప్పందం కుదిరింది. ఈ విధమైన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాలేజీలు చదివి ఎస్ సి, ఎస్ టి విద్యార్థులకు ఫీజు రాయితీ కూడా లభిస్తుందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ది. 15-2-2025 మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్‌పీటీ ఈ ఎల్ స్వయం ఆన్ లైన్ కోర్సుల మీద జాతీయ అవగాహన కార్యశాల ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్నారు.ఈ కార్యశాలలో ముఖ్య వక్తలుగా డాక్టర్ పాము ప్రొఫెసర్ ఐఐ టి గౌహతి, ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల హైదరాబాద్ శ్రీనివాసరావు గీతం యూనివర్సిటీ డొల్ల తరుణ్, గీతం యూనివర్సిటీ విశాఖపట్నం వారు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు.

# అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీని గెలిపించాలి



**కలిదిండి,మేజర్ న్యూస్,** కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో కృష్ణా గుంటూరు జిల్లాల ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్న రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు కోరారు. ఆయన మాట్లాడుతూ కలిదిండి గ్రామంలో కూటమి కార్యకర్తలతో కలిసి పట్టభద్రులు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం కూటమి నేతలు కార్యకర్తలు అందరూ శ్రమించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టంకటేమని అలాగే ప్రధాని మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మీద ఉన్న నమ్మకం వారి పరిపాలన దక్షతతో ఓటు వేసినా రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన జరుగుతుందన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి

**– తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల పరిశీలకురాలు సునీత**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుచేయాలని తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై ఏలూరు కలెక్టరేట్ వి.సి. హాలునుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులతో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పీ.ఎస్.కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభద్రుల నియోజవకర్గ పరిధిలో 3,14,984 మంది ఓటర్లు ఉన్నారని, దానికి సంబంధించి 456 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలకు 70 జోన్లు ఏర్పాటు చేయగా అందుకు సంబంధించి 70 జోనల్ అధికారులను,95 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు.ఏలూరులో కౌంటింగ్ జరుగుతుందన్నారు.

పోలింగ్ అనంతరం పకడ్బందీ ఏర్పాట్లతో, పటిష్ట బంధోబస్తుతో ఏలూరులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకి చేర్చాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఇప్పటికే పోలింగ్ సిబ్బంది,మైక్రో అబ్జర్వర్లకు మొదటి విడత పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సమావేశంలో ఆయా జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా ఏలూరు నుంచి సహాయ రిటర్నింగ్ అధికారి వి.విశ్వేశ్వరరావు,జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, పలువురు నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి





**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు అందరు కృషి చేయాలని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. టి.నరసాపురంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రణాళిక సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు.తెదేపా రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయ్యవరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో నాయకులు ప్రతి 30మంది ఓటర్ల కు ఒక ఒకరు ఉంటారని వారితో మీరే కలిసి వారు కూటమి అభ్యర్థికి ఓటు వేసేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ రావు, పుచ్చ విజయ్ కుమార్,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్,జనసేన మండల పార్టీ అధ్యక్షులు.అడపా నాగరాజు,బిజెపి మండల అధ్యక్షులు. మాలింపాటి హరిబాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు.బంతు సత్యనారాయణ, ఆచంట సూర్యనారాయణ, దామిశెట్టి కేశవరావు,పెద్దిన సత్యనారాయణ,తోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ పై వదంతులు నమ్మవద్దు

భీమవరం,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణకు అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నదని, ప్రజలు వదంతులను నమ్మవద్దని, జిల్లాలలో కోళ్ళు పూడ్చివేత ప్రక్రియ ఎస్ఓపి ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ రాష్ట్ర పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు, మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నదని, దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు,చనిపోయిన కోళ్ళను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలక్టర్లు, పశు సంవర్ధక శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని కలక్టర్లకు పంపామని ఆస్టాండర్డ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తుచ తప్పక పాటించాలన్నారు.ఈ విషయంలో ఎక్కడైనా ఏవైనా ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేసినా వాటిని నమ్మి ఆందోళన చెందవద్దని,



అదే సమయంలో అలాంటి వార్తలు, వదంతులు ప్రసారం చేసే వారి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూ సోకిన పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, ఏలూరు జిల్లా బాదంపూడి, తూర్పుగోదావరి జిల్లాకానూరు,ఎన్టిఆర్ జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫ్రౌల్ట్రీల్లో చేపట్టిన చర్యలను కలక్టర్లను అడిగి తెల్సుకున్నారు. కోళ్ళ ఫారాలయజమానులకు కూడా దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి కృష్ణ బాబు మాట్లాడుతూ ఏవియన్ ఇన్ఫ్లూఎంజా అనే ఈవైరస్ రాష్ట్రంలో మనుషులకు సోకినట్టు ఇప్పటి వరకూ రిపోర్టు కాలేదని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాను నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి.పుండరీ బాబు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని పంగిడి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,మండల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ పోలిన శ్రీను నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త చెరుకూరి రమణారావు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పంగిడిగూడెంలో స్టానిక కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరంకి మీ మొదటి ప్రాధాన్యత ఓటుని 1 అనే సంఖ్యను వేసి అత్యధిగా మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లపూడి శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలి అశోక్, పాఠశాల కమిటీ చైర్మన్ మద్దాలరాజు, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జెసి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలం లోని మల్లవరం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూత్నింగ్ పనులను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు ఇచ్చారా, సర్వే పనులు ఎలా జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. సంబంధిత అధికారులు భూ యజమానులకు ముందుగా నోటీసులు అందజేసి వారి సమక్షంలో వారి సలహాలు ప్రకారమే రీ సర్వే పనులను చేయాలని ఆదేశించారు. భూమి విషయంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను జిల్లా అధికారులు దృష్టికి తీసుకువచ్చి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రీ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓఎస్ ఎం.ఏ.కరుణ్ కుమార్, రీ సర్వే డి.టి వి.కిషోర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన జరగబోవు ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరా బత్తుల రాజశేఖర్‌ని గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం పలు వార్డులలో ఆయన ఓటర్లను కలుస్తూ కూటమి అభ్యర్థిని గెలిపించవలసిన ఆవశ్యకతను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.